ఐటీఐ అభివృద్ధికి చర్యలు

పెద్దపల్లి కమాన్, జూలై27: జిల్లాలోని ప్రభుత్వ ఐటీఐ అభివృద్ధికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. శనివారం ఐటీఐని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఐటీఐకి అనుసంధానంగా నిర్మిస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణ పనుల పురోగతి, ఐటీఐ కోర్సులు, యూనిట్ల వివరాలు, విద్యార్థుల సంఖ్య, క్యూ సీఐ గ్రేడింగ్‌పై అడిగి తెలుసుకున్నారు. ఐటీఐలో 9 ట్రేడ్‌లు, 22 యూనిట్లు ఉన్నాయని, 472 మంది విద్యార్థులు ఉన్నారని ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి తెలిపారు. 8.5 క్యూ సీఐని మెరుగు పరుచుకొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. అనంతరం కాలేజీ ఆవరణలో మొక్కలు నాటారు. ట్రైనీ ఆఫీసర్లు శ్రీనివాసరావు, మల్లికార్జునరావు, దత్తాత్రేయ ఉన్నారు.

వ్యసనాలకు బానిస కావద్దు

మంథని, జూలై 27: యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని మంథని సీఐ రాజు సూచించారు. బదిలీపై మంథనికి వచ్చిన ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. గంజాయి దందాపై ఉక్కుపాదం మోపుతామన్నారు.

హామీలు అమలు చేయాలి

గోదావరిఖని, జూలై 27: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలని సీపీఐ మాజీ జిల్లా కార్యదర్శి గౌతమ్ గోవర్ధన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇందుకు నిధులు కేటాయించాలని కోరారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, గోదావరిఖని

ఓఎస్ నెం. 115/2023

వీరి మధ్య

మేరుగు కనుకమ్మ అలియాస్ కనకలక్ష్మి .....వాది

1) ది యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్, గోదావరిఖని

2) To whom so ever it may concern ...ప్రతి వాదులు

వాది గారి భర్త అయిన మేరుగు రాజమల్లు గారు సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి, అయితే తేది: 04-10-2022 రోజున మేరుగు రాజమల్లు అనారోగ్యంతో మరణించాడు. వారి దాంపత్య జీవితంలో పిల్లలు లేరు. వాది భర్త బ్రతికున్న రోజుల్లో చాలా సంవత్సరాల క్రిందట ప్రతి వాది నెం. 1 లో ఖాతా తీసుకున్నాడు. ఈ బ్యాంకు ఖాతాలో వాది భర్త అయిన రాజమల్లు లావాదేవీలు నడిపినాడు. రాజమల్లు మరణించేనాటికి ఇతని బ్యాంకు ఖాతాలో కొంత నగదు మిగిలి ఉన్నది. ఇట్టి నగదు మేరుగు రాజమల్లు భార్యగా నాకు ఇవ్వాలని వాది గారు ప్రతి వాది నెం. 1 ను ఆశ్రయించినారు. కానీ ప్రతి వాది నెం.1 గారు రాజమల్లు గారి ఖాతా రికార్డుల్లో నామినిగా ఎవరి పేరు వ్రాయలేదు కనుక గౌరవ కోర్టుకు వెళ్లి లీగల్ హెయిర్ సర్టిఫికేట్ తీసుకురావాలని వాదికి చెప్పగా, వాది పైన పేర్కొన్న కోర్టులో దావా వేసినారు. అయితే మేరుగు రాజమల్లుకు వాది కాక ఇంకా ఎవరైనా కుటుంబ సభ్యులు గానీ, వారసులు గానీ ఉంటే తప్పకుండా తేది: 14-08-2024 రోజున పైన పేర్కొన్న కోర్టులో ఉదయం 10.30 గంటలకు తప్పకుండా హాజరు కాగలరు. అలాగే ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా నేరుగా కానీ, న్యాయవాది ద్వారా గానీ పైన పేర్కొన్న కోర్టుకు వచ్చి హాజరు కాగలరు. లేని యెడల ఆ తదుపరి ఎలాంటి అక్షేపణలు చెప్పినా చెల్లనేరవు అని ఈ పేపరు ద్వారా పబ్లిక్ ప్రకటన ఇవ్వడం జరిగింది.

సం/- **కిలిశెట్టి సదన్ కుమార్** & **గూడెపు వెంకటేష్**
న్యాయవాదులు, గోదావరిఖని, సెల్: 98499 52580

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★YTDA Final Approved 92 Acres Mega Venture @ Bhuvanagiri Town Open Plots for Sale. Opp: Viver Hotel & Collectorate Building 100, 60, 40, 30 All CC Roads & Beautiful Parks, Avenue Plantation, Bank Loans AVL. 9949997199 / 9440415567 / 9866863131.
NT-327686

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి పెట్టాలి

- కలెక్టర్ కోయ శ్రీహర్ష
- ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్షా సమావేశం



విత్తన డీలర్లకు సర్టిఫికెట్లను ప్రదానం చేస్తున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, జూలై27: ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు జిల్లాలో ఆయిల్‌పామ్ సాగుపై దృష్టిపెట్టాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 2వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరణ లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 1500 ఎకరాల్లో నాటేందుకు రైతులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, 200 ఎకరాల్లో సాగు చేశారని వివరించారు. ఆయిల్ పామ్ సాగుతో పాటు పండ్ల తోటలు పెంపకం, కూరగాయల సాగు, ఇతర ఉద్యానవన శాఖ కార్యక్రమాల లక్ష్యాలను పూర్తి చేసేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లాలని సూచించారు. సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్‌రెడ్డి, డీఏవో ఆదిరెడ్డి, హార్టికల్చర్ అధికారులు జ్యోతి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

విత్తన డీలర్లకు సర్టిఫికెట్ల ప్రదానం

దేశీ శిక్షణలో భాగంగా డిప్లోమా కోర్సు పూర్తి చేసుకున్న వ్యవసాయ విత్తన డీలర్లకు కలెక్టర్లు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ 48 వారాల పాటు శిక్షణ పూర్తి చేసుకుని డిప్లమా పట్టపొందిన డీలర్లు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ వ్యవసాయాధికారులు ఉన్నారు.

భారీ వర్షం..స్తంభించిన జనజీవనం

- ఉప్పొంగిన వాగులు, వంకలు
- నిండుకుండలా చెరువులు
- బొక్కల వాగుకు వరద ఉధృతి

కాల్వశ్రీరాంపూర్: మత్తడి దుంకుతున్న మడిపల్లి ఊరచెరువు

మంథని/ మంథని రూరల్/పెద్దపల్లి రూరల్/ ఓదెల/ కాల్వశ్రీరాంపూర్/ జూలపల్లి/ కోలొసిటీ/రామగిరి/ జ్యోతినగర్ జూలై 27: పెద్దపల్లి జిల్లావ్యాప్తంగా వారంరోజులుగా కురుస్తున్న వర్షంతో జనజీవనం స్తంభించిపోయింది. వరదనీరు చేరికతో చెరువులు మత్తళ్లు దూకుతున్నాయి. వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. పలుచోట్ల నారుమడులు నీళ్లల్లో మునిగి పోయాయి. వరదనీరు ఇండ్లళ్లకు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పెద్దపల్లి మండలంలోని సబ్బితం-గట్టుసింగారం రహదారిపై ఉన్న వాగు వరద నీటిలో మత్స్యకారులు చేపలు పట్టారు. కొత్తపల్లి-దస్తగిరిపల్లి గ్రామాల మధ్య వాగు ఉప్పొంగి ప్రవహిస్తుం డడంతో అధికారులు పెద్దపల్లి నుంచి కొలనూర్ మీదుగా ఓదెల జమ్మికుంటకు రాకపోకలు నిలిపివేశారు. రంగాపూర్‌లో రాసమల్ల మల్లయ్య ఇల్లు పాక్షికంగా కూలిపోయింది. తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్, ఎంపీవో ఎం డీ ఫయాజ్, ఎస్ఐలు లక్ష్మణ్‌రావు, స్వామి పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు కాల్వశ్రీరాంపూర్ మండలంలోని చిన్నరాతన్‌పల్లి-పెద్దరాతన్‌పల్లి గ్రామాల మధ్యన హుస్సేన్‌మియా వాగు ఉధృతంగా ప్రవహించడంతో పరివాహక ప్రాంత రైతుల కరెంట్ మోటర్లు, పైపులు కొట్టుకుపోయాయి. పత్తి పంటల్లో నీళ్లు నిలిచాయి. మడిపల్లి ఊరచెరువు మత్తడి దుంకుతున్నది. జూలపల్లిలో పిట్టల రాజయ్య, గంగిపెల్లి మల్లయ్యకు చెందిన పెంకుటిండ్లు కూలిపోయాయి. అబ్బాపూర్‌లో మల్లేశం ఇల్లు దెబ్బతిన్నది. వడ్కాపూర్-ధూళికట్ట గ్రామాల మధ్య హుస్సేనిమియా వాగుపై ఉన్న శిథిలమైన వంతెన ప్రమాదకరంగా మారింది. మండలంలో 4 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు తహసీల్దార్ బషీరొద్దీన్ తెలిపారు. ఎన్టీపీసీ వరద కాలువ నిండి రోడ్డుపై ప్రవహిస్తుంది. మేడిపల్లి శివారులో డబుల్ బెడ్ రూం ఇండ్ల సమీపంలో నీరు నిలిచింది. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో 23.9 మి.మీ వర్షపాతం నమోదైంది. గోదావరిఖనిలోని పలు కాలనీలు జలమయమయ్యాయి. విఠల్‌నగర్‌లో ఇంటి గోడ నేలమట్టమైంది.

మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురి రెడ్డి చెరువు, బిట్టుపల్లి చెరువులు మత్తడి దుకు తూ ప్రవహిస్తున్నాయి. దీంతో గంగాపురి, సూరయ్యపల్లి, కాకర్లపల్లి, ఎక్లాస్‌పూర్ గ్రామాల్లోని పొలాలు నీట మునిగాయి. నాట్లు వేసి 15 రోజులు కూడా గడవక ముందే తమ పొలాల్లోకి వరద నీరు రావడం పట్ల రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. సూరయ్యపల్లి-కొత్తరచ్చపల్లి గ్రామాల మధ్య గల దడంచవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. రహదారిపై రాక పోకలు పూర్తిగా నిలిచి పోవడంతో కొత్తరచ్చపల్లి, ధర్మారం, బిట్టుపల్లి, శుక్రవారంపల్లి, సీతంపల్లి, ఖమ్మంపల్లికి వెళ్లే ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మాతాశిశు సెంటర్ ఆ వరణలోకి వరదనీరు చేరింది. మంథని శివారులోని లైన్‌గడ్డ ఏరియాలో ఇండ్లలోకి వరద నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముత్తారం మండలంలోని ఓడేడ్ గ్రామాని కి చెందిన మేడిపల్లి రమేశ్ కు చెందిన ఇంట్లోకి వరద నీరు చేరింది. సామగ్రి తడిసిపోయింది. సింగరేణి ఆర్జీ-3 పరిధిలోని ఓసీపీ-2లోని విశ్రాంతి హాలు, క్యాంటీన్‌లోకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. కార్మికులు షూస్, బట్టలు భద్రప రుచుకునే గది మొత్తం వరద నీటితో నిండిపోయింది. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ ఆర్జీ-3 కార్యదర్శి జూపాక రాంచందర్ డిమాండ్ చేశారు.

మంథని: ఉధృతంగా ప్రవహిస్తున్న దడంచవాగు

పెద్దపల్లి రూరల్: గట్టుసింగారం వాగులో చేపలు పడుతున్న దృశ్యం

కేశోరాం సీవోవోతో కాంట్రాక్టు కార్మికుల చర్చలు

పాలకుర్తి, జూలై 27: పాలకుర్తి మండలం బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారం సీవోవో అభయ్, ప్లాంట్‌హెడ్ శ్రీనివాస్‌రెడ్డితో శనివారం కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు కౌశికహరి, ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాస్ చర్చలు జరిపారు. గుర్తింపు సంఘం నాయకులు ఇటీవలే నూతన కార్యవర్గం ఏర్పాటుచేసి, పలు సమస్యలపై యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. కర్మాగారం పరిశీలనకు వచ్చిన సీవోవోను కలిసి, కాంట్రాక్టు కార్మికుల డిమాండ్లు సత్వరమే పరిష్కరించాలని యూనియన్ అధ్యక్షుడు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కౌశికహరి కోరారు. పనికి తగిన గుర్తింపుతోపాటు, బేసిక్‌లు, స్కిల్డ్, హైస్కిల్డ్ రేట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందుకు సీవోవో సానుకూలంగా స్పందించారని కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులను అధికారులు పూలమాలలు, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో యూనియన్ ముఖ్య సలహాదారుడు పేరుమండ్ల రమేశ్, బత్తిని సతీశ్‌గౌడ్, వేల్పుల సంపత్, పూసాల ప్రసాద్, సాదిక్, కొమురయ్య, శంకర్, సుమన్, స్వామి ఉన్నారు.

ఆర్జీ-2లో వృత్తి విద్యా కోర్సులకు పరీక్షలు

యైటింక్లయిన్‌కాలనీ జూలై 27: సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం వృత్తి విద్యా కోర్సులకు పరీక్షలు నిర్వహించారు. ఇటీవల టైలరింగ్, మగ్గంవర్క్, బ్యూటీషియన్, కంప్యూటర్, ఫ్యాషన్ డిజైనింగ్‌లో శిక్షణ పొందిన మహిళలకు సింగరేణి ఉన్నత పాఠశాలలో పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీవైపీఎం వేణుగోపాల్, ఏఐటీయూసీ ప్రతినిధి శ్యాంసన్ హాజరై పరీక్షలను పర్యవేక్షించారు. టైలరింగ్‌లో 53 మంది, ఫ్యాషన్ డిజైనింగ్‌లో 25, మగ్గంవర్క్‌లో 18మంది, బ్యూటీషియన్ 23, కంప్యూటర్ కోర్సులకు 26 మొత్తం 188 మందికిగాను 145 మంది మహిళలు హాజరైనట్లు తెలిపారు. సింగరేణి సేవా సమితి హైదరాబాద్ కోఆర్డినేటర్ శివకుమార్, డీఈవో ఖాదీ గ్రామోద్యోగ్ మహావిద్యాలయ్ నరేశ్, ఇన్‌చార్జి హెచ్ఎం నాంచారయ్య, సేవా సమితి కోఆర్డినేటర్ బీ. దేవారెడ్డి ఉన్నారు.

విద్యారంగంపై రేవంత్ ప్రభుత్వం చిన్నచూపు

పెద్దపల్లి టౌన్, జులై 27: రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 7.3 శాతమే నిధులు కేటాయించి చిన్నచూపు చూసిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లేల ప్రశాంత్ ఆరోపించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 2.91 లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్‌లో కేవలం విద్యారంగానికి 21. 292 కోట్లు (7.3శాతం) మాత్రమే కేటాయించడం సిగ్గు చేటన్నారు. ఇప్పటికే రూ. 8, 243 కోట్ల పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని తెలిపారు. వెంటనే ఇందుకు నిధులు విడుదల చేయాలన్నారు. యూనివర్సిటీలకు కేవలం రూ. 500 కోట్లు మాత్రమే కేటాయించారని, అవి కేవలం సిబ్బంది వేతనాలు, పెన్షన్లు , నియామకాలకే సరిపోతాయని తెలిపారు.

జీడీకె 2 ఇంక్లైన్‌లో ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

గోదావరిఖని, జూలై 27: సింగరేణి ఆర్జీ-1 పరిధి జీడీకె 2ఇంక్లైన్‌లో శనివారం రాత్రి సెకండ్ షిఫ్ట్‌లో జరిగిన ప్రమాదంలో ముగ్గురు కార్మికులు గాయపడ్డారు. గనిలోని 3 సీమ్ 30లెవెల్‌లో పైకప్పు కూలిన ప్రమాదం లో నోయల్, శంకర్, సంపత్ గాయాల పాలయ్యారు. పైకప్పు కూలిన సమయంలో కార్మికులు పక్కన ఉండడంతో ప్రాణపాయం తప్పింది. గాయపడ్డ వారిని హుటాహుటిన గోదావరిఖని సింగరేణి ఏరియా దవాఖానకు తరలించారు. పూర్తి వివరాలు తెలియకుండా యాజమాన్యం గోప్యంగా ఉంచుతుంది. సింగరేణిలో వరుస ప్రమాదాలు జరుగుతుండడంతో కార్మికుల్లో ఆందోళన నెలకొన్నది.

ఉచిత వైద్యశిబిరం

పాలకుర్తి, జూలై 27: పాలకుర్తిలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ సేవాసమితి అధ్యక్షురాలు మనాలిఠాగూర్ ఆధ్వర్యంలో శనివారం ఉచితవైద్యశిబిరం నిర్వహించారు. గ్రామంలోని 200 మంది వృద్ధులు, మహిళలకు పరీక్షలు చేసి మందులు పంపిణీచేశారు.

చిన్నారులకు ప్యాకెట్ మనీ

కోల్‌సిటీ, జూలై 27: బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్మిక నేత కౌశికహరి-లత దంపతుల కుమారుడు భరత్ పుట్టిన రోజున కౌశిక హరి అభిమానులు జ్యోతి గాంధీ ఫౌండేషన్ నిర్వహణలో శనివారం గోదావరిఖనిలోని పలువురు చిన్నారులకు ప్యాకెట్ మనీ అందజేశారు. ముందుగా పాఠశాల చిన్నారుల నడుమ కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఇందులో ఫౌండేషన్ నిర్వాహకులు దయానంద్ గాంధీ, కౌశిక హరి అభిమానులు రాజు, ఉప్పు సాయి, సంతోష్, వినోద్, హెచ్ఎం రాంబాబు, టీచర్లు రవి, మహేందర్, రమేశ్ ఉన్నారు.

స్తంభాన్ని ఢీకొట్టిన కారు

పెద్దపల్లి రూరల్, జూలై 27: మండలంలోని కాసులపల్లి నుంచి పెద్దపల్లి వైపు వస్తున్న కారు అదుపు తప్పి కాసుపల్లి-కనగర్తి శివారులో రోడ్డు కిందకు దూసుకెళ్లి స్తంభాన్ని ఢీకొట్టింది. శనివారం ఉదయం జరిగిన ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదు.

తల్లిదండ్రులను చేరదీసిన కొడుకు

ముత్తారం, జులై 27: 'అందరూ ఉన్న అనాథల్లా' అనే శీర్షికన ఈ నెల 25న నమస్తేలో ప్రచురితమైన కథనానికి కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ శాఖ ఫీల్డ్ ఫీసర్ స్వర్ణలత కేశన్‌పల్లిలో కసివోజ్జుల చంద్రమౌళి, వజ్రమ్మ దంపతులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. గోదావరిఖనిలో ఉంటున్న వారి కొడుకు రమణాచారి వద్దకు వెళ్లి కౌన్సెలింగ్ చేయడంతో తల్లిదండ్రులను చేరదీసేందుకు అంగీకరించాడు.



బదిలీపై వెళ్లున్న టీపీవో అభినవ్‌ను సన్మానిస్తున్న బల్దియా చైర్‌పర్సన్ మమతారెడ్డి

పట్టణాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

- మున్సిపల్ సాధారణ సమావేశంలో పెద్దపల్లి బల్దియా చైర్‌పర్సన్ మమతారెడ్డి

పెద్దపల్లి, జూలై27: పెద్దపల్లి పట్టణాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ ఆఫీసులో ఆమె అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మమతారెడ్డి మాట్లాడారు. సమావేశంలో 33 ఎజెండా అంశాలకు గానూ 32 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా అమోదించారని, ఒక అంశాన్ని వాయిదా వేశామని తెలిపారు. మున్సిపల్ భవన ప్రారంభోత్సవం, గుంతల పూడ్చివేత, వర్షపు నీరు నిల్వ ఉన్న చోట్ల తీసుకోవాల్సిన చర్యలు, వినాయక చవితి, బతుకమ్మ పండగల సందర్భంగా తీసుకోవాల్సిన ఏర్పాట్లు ఉన్నాయని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మేనేజర్ శివప్రసాద్, ఏఈ సతీశ్, కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

వీడ్కోలు..స్వాగతం..

బదిలీపై వెళ్లిన టౌన్ ప్లానింగ్ అధికారి అభినవ్‌ను మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్, కౌన్సిల్ సభ్యులు శాలువలతో సన్మానించి వీడ్కోలు పలికారు. అలాగే పెద్దపల్లి టౌన్ ప్లాన్ అధికారిగా శ్రీహరి, సూపర్‌వైజర్‌గా వినయ్ బాధ్యతలు చేపట్టారు. వీరు దాసరి మమ తా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

రూ. 8 కోట్ల నిధుల కోసం..

మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు రూ. 8 కోట్లు ప్రభుత్వం ద్వారా ఇప్పించాలని పాలక వర్గం తీర్మానం చేసి పెద్దపల్లి ఎమ్మెల్యేకు పంపాలని 8వ వార్డు కౌన్సిలర్ బొంకూరి భాగ్యలక్ష్మి, మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతారెడ్డికి వినతి పత్రం సమర్పించారు. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో ఎమ్మెల్యే సూచన మేరకు తై బజార్ వసూళ్లను నిలుపుదల చేసినట్లు తెలుస్తుందన్నారు. అలాగే పెద్దపల్లి 16వ వార్డులో వీధి కుక్కల బెడద, అంతర్గత రోడ్ల మరమ్మతు, చందపల్లి వద్ద ఎస్సారెస్పీ కెనాల్‌పై నిర్మించిన బ్రిడ్జి శిథిలావస్థలో ఉందని కౌన్సిలర్ రాజం మహంతకృష్ణ సమావేశంలో కౌన్సిల్ దృష్టికి తీసుకుపోయినట్లు తెలిపారు.

ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

ఫర్టిలైజర్‌సిటీ, జూలై 27: ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని రామగుండం పోలీసు కమిషనర్ ఎం శ్రీనివాస్ అన్నారు. శనివారం రామగుండం పోలీసు కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల్ జోన్‌లోని డీసీపీ, ఏసీపీ, సీఐ, ఎస్ఐలు, బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బందికి డయల్ 100, 112 కాల్స్ స్పందనపై జూమ్ మీటింగ్ నిర్వహించి ది శా నిర్దేశం చేశారు. డయల్ 100 కాల్‌కు వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి వెళ్లి సమస్యను చట్ట పరిధిలో పరిష్కరించాలన్నారు. బ్లూకోల్ట్స్, పెట్రోకార్ నిరంతరం గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రతి పోలీస్టేషన్ పరిధిలో విసిబుల్ పోలిసింగ్, ప్రోయాక్టివ్ పోలీసింగ్, బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బంది స్కూల్స్, కాలేజీలు, బస్టాండ్, రద్దీ ప్రాంతాల్లో విసిబుల్ పోలీసింగ్ పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. మీటింగ్‌లో పెద్దపల్లి, మంచిర్యాలు డీసీపీలు చేతన, భాస్కర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఇన్‌స్పెక్టర్ సీసీ ఆర్బీ బుద్దె స్వామి, ఐటీకోర్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్‌రావు, పీసీఆర్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, ఆర్ఐలు దామోదర్, మధు తదితరులు ఉన్నారు.

'మదర్‌థెరిస్సా'లో కొత్త కోర్సులు ప్రారంభం

కేక్ కట్ చేస్తున్న కాలేజీ డైరెక్టర్ నవత

పెద్దపల్లి రూరల్, జూలై 26: మండలంలోని పెద్దబొంకూర్‌లోని మదర్‌థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో కొత్త కోర్సులకు ప్రభుత్వం నుంచి అనుమతులు లభించాయని కళాశాల డైరెక్టర్ అడవల్లి నవత తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో శనివారం కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం కలెక్టర్‌ను కలిసి కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతులమీదుగా కొత్త కోర్సుల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. బీటెక్‌లో బయోటెక్నాలజీ,ఫార్మాట్యూటికల్ ఇంజినీరింగ్ కోర్సులను కొత్తగా మంజూరు చేసినందుకు గాను సీఎం రేవంత్‌రెడ్డి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి, జేఎన్టీయూ హెచ్ వైస్ చాన్స్‌లర్ బుర్ర వెంకటేశం, రిజిస్ట్రార్ కె.వెంకటేశ్వర్‌రావు, రెక్టార్ డాక్టర్ కె.విజయకుమార్‌రెడ్డి, డైరెక్టర్స్ డాక్టర్ ఎస్. తారకళ్యాణి, డాక్టర్ బి.రవిందర్‌రెడ్డికి కళాశాల చైర్మన్ అడవల్లి నవీన్‌కుమార్, డైరెక్టర్ నవతలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, అకౌంట్స్ ఆఫీసర్ పవన్‌కుమార్ ఉన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

రామగిరి, జూలై 27: పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్‌ప్రసాద్ లాల్ అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి పెండింగ్ ధరణి సమస్యలు, భూసేకరణ, వివిధ సర్టిఫికెట్ల జారీ తదితర అంశాలపై సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణం కోసం అవసరమైన భూ సేకరణ వేగవంతం చేయాలని సూచించారు. సింగరేణి విస్తరణలో భాగంగా పెద్దంపేటలో చేపట్టిన సామాజిక ఆర్థిక సర్వే నివేదికల గురించి చర్చించి పలు సూచనలు చేశారు. వెల్గల్ పహాడ్ అటవీ భూముల సమస్య త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో తాసీల్దార్ రాంచందర్‌రావు, నాయబ్ తాసీల్దార్ మానస సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

పెద్దపల్లి, జూలై27: ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, మున్సిపల్ సిబ్బందికి సూచించారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో రాగినేడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది కోసం హెల్త్ క్యాంపు నిర్వహించారు. సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్, ఏఈ సతీష్, కౌన్సిలర్లు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌తో పునర్జన్మ

- డీఎంహెచ్‌వో ప్రమోద్ కుమార్
- కలెక్టరేట్‌లో అవగాహన సదస్సు

పెద్దపల్లి, జూలై27: ఆకస్మికంగా గుండె ఆగిన వారికి సీపీఆర్‌తో పునర్జన్మ కల్పించవచ్చునని డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రమోద్ కుమార్ అన్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ జ్ఞాపకార్థం సీపీఆర్‌డే గా గుర్తించినందున పునర్జన్మ పేరుతో శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అవగాహన సదస్సు నిర్వహించారు. లైఫ్ సేవింగ్ టెక్నిక్, సీపీఆర్‌పై ప్రొ గ్రాం అధికారి శ్రీరాములు అవగాహన కల్పించారు. డీఏవో దోమ ఆదిరెడ్డి, వైద్యులు కేవీ సుధాకర్‌రెడ్డి, అభినయ్, ఎంఎల్‌హెచ్‌పీ వెంకటేశ్వర్లు, ప్రతాపరెడ్డి, ఉమా మహేశ్వర్ ఉన్నారు.

విద్యాసంస్థల్లో బోనాల సంబురం

నెత్తిన బోనాలతో పెద్దపల్లి ట్రినిటీ డిగ్రీ, ప